

అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

**మంథని, డిసెంబర్ 1 (ప్రభన్యూస్):** మంథనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్, జువాలజీ విభాగాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ తాహెర్ హుస్సేన్ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి సమాజంలోని వ్యక్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకడమిక్ కో ఆర్డినేటర్ కె.కృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అనేది మందు లేనిదని, దీనికి నివారణ ఒక్కటే మార్గమని తెలియజేశారు. జంతు శాస్త్రఆధ్యాపకులు సుదర్శన్ మాట్లాడుతూ ఎయిడ్స్ ఎలా సోకుతుందో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి రాకుండా ఉండాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పర్శయ్య, అమర్నాథ్, సతీష్, ముకుందం, సుదర్శన్, రజిత, మానస, ఆధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని




# మంథని డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ నివారణ అవగాహన సదస్సు

**మంథని ప్రతినిధి, ప్రజాక్రాంతి, డిసెంబర్ 1 :** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్, జువాలజీ విభాగాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ యండి.తాహెర్ హుస్సేన్ అధ్యక్షత వహించి విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి సమాజంలోని



వ్యక్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకడమిక్ కో ఆర్డినేటర్ కె. కృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఏ. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిఅనేది మందు లేనిదని దీనికినివారణ ఒక్కటే మార్గమని తెలియజేశారు. జంతు శాస్త్రంఅధ్యాపకులు సుదర్శన్ మాట్లాడుతూ ఎయిడ్స్ ఎలా సోకుతుందో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి రాకుండా ఉండాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పర్శయ్య,అమర్నాథ్,సతీష్, ముకుందాం, సుదర్శన్,రజిత, మానస,బోధనేతర సిబ్బందిమరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు



